తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
పేజీలు : 08
Follow :

# 'రద్దు'పై మాట్లాడితే ఎదురుతిరగండి

- 6 గ్యారంటీలను అమలు చేయకుంటే పోరాడేది నేనే
- ఫోన్ ట్యాపింగ్ పైసలతో మీ ఓట్లను కొనాలనుకుంటున్నరు.
- పువ్వు గుర్తుపై ఓటేసి కాంగ్రెస్, బీఆర్ఎస్ బాక్సులను బద్దలు కొట్టండి
- హుజూరాబాద్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, మే 03 (జనంసాక్షి):**
బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పే వాళ్లను చెప్పు, చీపుర్లతో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ పైసలతో కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లను కొనాలనుకుంటున్నారని చెప్పారు. పొరపాటున ఆ పైసలు తీసుకుంటే మీకు నోటీసులు వచ్చే ప్రమాదముందని ప్రజలను హెచ్చరించారు. 300 సీట్లకు మించి పోటీ చేయని కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారంలో ఎట్లా సాధ్యమని ప్రశ్నించిన బండి సంజయ్ ఆ పార్టీకి ఓటేస్తే మూసీలో వేసినట్లేనని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూరాబాద్ లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ కు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి తదితరులు హాజరైన ఈ సభలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. మే 13న పువ్వు గుర్తుపై ఓటేస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల బాక్సులు బద్దలు కావాలే కాంగ్రెస్ నన్ను ఓడగొట్టడానికి బి.సంజయ్ అనే వ్యక్తిని బరిలో దింపి కాలీ ఫ్లవర్ గుర్తు ఇప్పిస్తామని మాయ మాటలతో మభ్యపెట్టింది. కాంగ్రెస్ నేతలకు బుద్ది లేదు. నేరుగా ఎదుర్కొనే దమ్ములేక ఇట్లాంటి లుచ్చా పనులు చేస్తున్నారు. అందుకే వాళ్లను కాంగ్రెసోళ్లు అంటున్నం. బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్, ఎన్నడైనా మీ వద్దకొచ్చారా? ఆయన ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ నుండి వరంగల్ రోడ్డును ఎందుకు విస్తరించలే? నేనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వద్దకు పోయి రోడ్డు మరమ్మతుల కోసం నిధులు తేవడమే కాకుండా రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.2 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చి ప్రధానితో పనులు ప్రారంభింపజేసిన. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రోడ్డు విస్తరణ పనులకు నేనే నిధులు తెచ్చిన.కాంగ్రెస్ అభ్యర్థిని ఆ పార్టీ కార్యకర్తలే ఎవరైనా గుర్తు పడతారా? అసలు ఆయన లోకలా? నాన్ లోకలా? కూడా ఎవరికీ తెల్వదు. ఫోన్ ట్యాపింగ్ డబ్బులతో టిక్కెట్ తెచ్చుకుని ఆ పైసలతోనే పంచి గెలవాలని చూస్తున్నరు. పొరపాటున ఆ పైసలు తీసుకుంటే మీరు ఇబ్బందుల్లో పడతారు. ఎందుకంటే ఆ ఫోన్ ట్యాపింగ్ చేసినోడు అమెరికాకు పారిపోయిండు. రేపు విచారణ జరిపితే మీకు కూడా నోటీసులు వస్తాయి, మీరు కూడా జైలుకు పోక తప్పదు జాగ్రత్త. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేను రూ.12 వేల కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చిన, రాష్ట్ర అధ్యక్షుడిగా ఏ విధంగా పోరాడనో మీకు తెలుసు రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికుల పక్షాన ఎట్లా కొట్లాడానో మీకు తెలుసు. 150 రోజులు పాదయాత్ర చేసిన బండి సంజయ్ కు ఓటేస్తే మీ ఓటుకు విలువ తెచ్చిన. బయటవాళ్లంతా కరీంనగర్ ప్రజలు కన్పిస్తే శభాష్ అనేలా పోరాటాలు చేశాను.

మిగతా 2లో..

# స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట బందోబస్తు

**కౌంటింగ్ రోజు మూడు అంచెల భద్రత ఏర్పాటు: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్**



**రామగిరి, మే 3, (జనంసాక్షి):**
లోక్ సభ ఎన్నికలు-2024లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో మే 13న జరుగనున్న పోలింగ్ కార్యక్రమం తరువాత కొరకు స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచే ఈ.వి.ఎం.ల రక్షణ మరియు ఎన్నికల తరువాత కౌంటింగ్ రోజు కేంద్రం వద్ద పటిష్టమైన మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేసినట్లు రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొనారు. రామగిరిలోని జెఎన్‌టీయూ(హెచ్)

మిగతా 2లో..

# ఢిల్లీని ఢీకొట్టేది రేవంత్ రెడ్డే

**కరీంనగర్ పార్లమెంటులో గెలిచేది కాంగ్రెస్ యే:ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**



**కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి) :**
ఢిల్లీని ఢి కొట్టే నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి యే కెసిఆర్ కాదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ప్రజామిత్ర కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం ఢిల్లీతో స్నే హం చేయాలన్న ఢిల్లీతో పోరాటం చేయాలన్న అది సీఎం రేవంత్ రెడ్డి కే సాధ్యమన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేస్తే రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర ఆస్తిత్వానికి గుర్తింపు ఉంటుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను బహిర్గతం చేసి నరేంద్ర మోడీ ,అమిషాలకు దీటైన సమాధానం ఇస్తున్న దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి, అటువంటి నాయకత్వాన్ని బల పరచాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నుంచి

మిగతా 2లో..


# హోమ్ ఓటింగ్ ను వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్లో హోమ్ ఓటింగ్ ప్రక్రియ సాధారణ ఎన్నికల పరిశీలకులతో కలిసి పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో, మే 03 (జనంసాక్షి) :**
85 సంవత్సరాల దాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని మంకమ్మ తోటలో హోం ఓటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పరిశీలించారు. వొత్తూరి జగన్నాథం అనే వృద్ధుడు ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సిబ్బంది వెళ్లి ఈ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎన్నికల సాధారణ పరిశీలకులు పరిశీలించారు. ఓటింగ్ కు సంబంధించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వయో వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం హోం ఓటింగ్ సౌకర్యం

మిగతా 2లో..





# భారత్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోంది:బీబీ పాటిల్

**బిజెపి గెలుపు ఖాయం:ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనంసాక్షి)**
గత పది ఏళ్లలో భారత్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని, తాజా మాజీ ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. ప్రస్తుత తరుణంలో బిజెపి గెలుపు ఖాయమని కేవలం మెజారిటీ కోసమే కష్టపడాలని కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి పిలుపునిచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలోని రాజారెడ్డి గార్డెన్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బీబీ పాటిల్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలిచిన తర్వాత ఇంకా అద్భుతమైన పాలన అందిస్తామని,జహీరాబాద్ బీజేపీ

మిగతా 2లో..

# కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయండి

**రాహుల్ అధికారం చేపట్టిన వెంటనే కూలీలకు వేతనం పెంచే విధంగా చర్యలు**

**ముత్తారం కార్యకర్తల సమావేశంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పిలుపు**

**ముత్తారం (జనంసాక్షి):** పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ముత్తారం మండలం పోతారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఉపాధి హామి పనులను పర్యవేక్షించి ఉపాధి హామి కూలీలతో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ ముట్టటించారు. అనంతరం ఉపాధి కూలీలకు కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. తదాంతరం లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికుల్లా పనిచేయాలని శ్రీపాధ ట్రస్ట్ చైర్మన్ దుద్ధిళ్ళ శ్రీను బాబు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలోని శ్రీ వెంకట లక్ష్మి గార్డెన్స్ లో ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో అయన మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో అన్నయ్య శ్రీధర్ బాబు ను మెజారిటీతో గెలి పించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని.. లోక్ సభ ఎన్నికల్లో గడ్డం వంశీ కృష్ణను ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం క ట్టాలని అన్నారు.పాత కొత్త కలయికతో అందరికి సముచిత స్థానం కల్పిస్తానని

మిగతా 2లో..





## ఘనంగా చౌడాలమ్మ కళ్యాణ వేడుకలు

**కోనరావుపేట(జనంసాక్షి):** మండలంలోని కనగర్తిలో చౌడాలమ్మ కళ్యాణ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు చెలిమెడ లక్ష్మీ నరసింహారావు, జెడ్పి చైర్ పర్సన్ అరుణ, సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి, ఎంపీటీసీ లింగంపల్లి లక్ష్మీ, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పుట్ట గోపాల్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు

## బాధిత జర్నలిస్టుకు టీయుడబ్ల్యూజే ఆర్థిక సహకారం

**మానవత్వాన్ని చాటుకున్న నిజామాబాద్ జిల్లా శాఖ విరాహత్ అలీ చేతుల మీదుగా సహాయం**



**నిజామాబాద్,మే 03(జనంసాక్షి):**
డయాబేటిక్ ప్రభావంతో కాలును కోల్పోయిన ఓ పేద జర్నలిస్టుకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) నిజామాబాద్ జిల్లా శాఖ అండగా నిలిచి, లక్షా యాభై వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి, మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి కేంద్రంగా, దాదాపు 30ఏళ్ళ పాటు ఈనాడు, ఆంధ్రజ్యోతి, వార్త దినపత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసిన రామకోటి వెంకట్, ఆర్థిక పరిస్థితులు బాగులేక బ్రతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వలస వెళ్ళాడు. బోర బండ, గాయత్రీ నగర్ లోని ఓ ఆలయంలో పూజారిగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూడు నెలల క్రితం హఠాత్తుగా షుగర్ లెవెల్స్ పెరిగిపోయి రెండు కాళ్ళు ఇన్ఫెక్షన్ కు గురయ్యాయి. చికిత్స సాధ్యం కాకపోవడంతో కూడికాలును తొలగించేసారు. ఇంకో కాలుకు కూడా ప్రమాదం పొంచి ఉందని వైద్యులు తేల్చి చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న టీయుడబ్ల్యూజే నిజామాబాద్ జిల్లా శాఖ, తమ శ్రేయోభిలాషుల నుండి లక్షా యాభై వేల రూపాయల విరాళాన్ని సేకరించి, శుక్రవారం నాడు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.విరాహత్ అలీ చేతులమీదుగా బాధితుడు రామకోటి వెంకట్ కు ఆర్థిక సహకారాన్ని అందించింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సంజీవ్, అరవింద్ బాలాజీల నేతృత్వంలో జరిగిన ఈ సహాయ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిరిగాద ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవ్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి. ప్రమోద్ గౌడ్ పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్ ను వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలి

ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 85 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు 591 మంది, దివ్యాంగులు 1010 మంది ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగిం చుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ మేరకు కరీంనగర్, మానకొండూర్ హుజురాబాద్, చొప్పదండి నియోజక వర్గాల్లో 36 రూట్లల్లో 25 టీమ్స్ హోమ్ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నాయని చెప్పారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ కె.మహేశ్వర్, తహసీల్దార్ రమేష్ , పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బీఆర్ఎస్ కు బిగ్ షాక్..!

**సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ కార్పొరేటర్లు, ఇతర నాయకులు.**

**కరీంనగర్ బ్యూరో, మే 03 (జనం సాక్షి) :**
కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్లు, మరికొందరు ఇతర నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిరిసిల్లలో శు క్రవారం రాత్రి పొద్దుపోయాక ఆలస్యంగా జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఆకుల నర్మద, 11వ డివిజన్ కార్పొరేటర్,గంటా కల్యాణి శ్రీనివాస్, 22వ డివిజన్ కార్పొరేటర్, చాడగొండ బుచ్చిరెడ్డి, 35వ డివిజన్ కార్పొరేటర్, కోటగిరి భూమా గౌడ్, 40వ డివిజన్ కార్పొరేటర్, సరిల్ల ప్రసాద్, 43వ డివిజన్ కార్పొరేటర్, మెండి శ్రీలతా చంద్రశేఖర్, 44వ డివిజన్ కార్పొరేటర్, పిట్ల వినోదా శ్రీనివాస్, 45వ డివిజన్ కార్పొరేటర్,



నేతికుంట యాదయ్య, 30వ డివిజన్ కార్పొరేటర్, కాశెట్టి శ్రీనివాస్, 2వ డివిజన్ కార్పొరేటర్, కొల్ల భాగ్యలక్ష్మి ప్రశాంత్, 17వ డివిజన్ కార్పొరేటర్, ఆకుల ప్రకాష్ , మాజీ కార్పొరేటర్, పట్టెం పద్మా మోహన్, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్, డైరెక్టర్లు కర్రా రాజశేఖర్, వీరారెడ్డి, బొమ్మరాతి సాయికృష్ణ , అనిరాస్ కుమార్ ఈ చేరికల కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఆది శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, కేకే మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కనమేని చక్రధర్ రెడ్డి



ముస్తాబాద్ మే 3 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎలక్షన్ కో ఇంచార్జ గా నియమితులైన సందర్భంగా కనమేని చక్రధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని శాలువ తో సన్మానించి పుష్పగుచ్చము అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఓటు ఒక వజ్రాయుధం కర పత్రాల ఆవిష్కరణ.



ఆర్మూర్, మే 3 ( జనం సాక్షి):రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో ఓటు ఒక వజ్రాయుధం కరపత్రాలను డిస్ట్రిక్ట్ ఇమ్మ్యునేజేషన్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంటరీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, 85 సంవత్సరాల వయసు దాటిన వయోవృద్ధులు ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని ఎలక్షన్ కమిషన్ కల్పిస్తుందని ఆయన తెలిపారు.రోటరీ సేవలు స్ఫూర్తిదాయకమని రోటరీ కార్యవర్గాన్ని అభినందించారు.

## బుద్దె రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బోధన్, మే 3 ( జనంసాక్షి ) : సీనియర్ నాయకులు బుద్దే రాజేశ్వర్ కుటుంబాన్ని శుక్రవారం కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. ఎం పీపీ బుద్దె సావిత్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, గంగారం, సాలూర షకీల్ తో పాటు గ్రామస్తులు ఉన్నారు.





## ప్రగతి పథంలో భారతదేశం చర్చా గోష్ఠి ప్రోగ్రాం ని విజయవంతం చేయాలి

**ప్రజ్ఞ భారతి చైర్మన్ డాక్టర్.ఎల్.రాజభాస్కర్ రెడ్డి.**

కరీంనగర్ బ్యూరో, మే 03 ( జనం సాక్షి) :ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో ఈనెల 4 వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు కరీంనగర్ లో నిర్వహిస్తున్న 'ఎమర్జింగ్ భారత్' కార్య క్రమానికి మేధావులు తరలి వచ్చి విజయవంతం చేయాలని, ప్రజ్ఞాభారతి చైర్మన్ డా. రాజభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజ్ఞాభారతి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో డాక్టర్ ఎల్. రాజ భాస్కర్ రెడ్డి మాట్లాడారు. గత పదేళ్లలో భారతదేశం ప్రపంచానికి మార్గనిర్దేశం చేస్తూ విశ్వ గురువుగా ఎదిగి గొప్ప శక్తిని సంతరించుకున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రజ్ఞాభారతి ప్రధాన కార్యదర్శి మందల నగేష్ రెడ్డి, జె.సత్యనారాయణ రెడ్డి, దేశిని శ్రీనివాస్ , వెచ్చ మురళి, తుమ్మల రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్ లో ప్రచారం నిర్వహించిన మండల పరిషత్ వైస్ చైర్మన్

ఎడపల్లి, మే 3 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మండల పరిషత్ వైస్ చైర్మన్ ఇమ్రాన్ ఖాన్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ సర్కార్ హయాంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని రైతుబంధు, రైతు భరోసా ఇవ్వడంతో పాటు రైతులకు ఉచితంగా నాణ్యమైన విద్యుత్ ను అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ హయాంలో విద్యుత్ కోతలతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇమ్రాన్ ఖాన్ కోరారు.



## స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట బందోబస్తు

ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా, కౌంటింగ్ రూమ్స్ ఏర్పాట్లను రామగుండం కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీనివాస్, పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ, గోదావరిఖని ఎ.సి.పి. రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎన్నికల తరువాత కౌంటింగ్ ల సెంటర్ వద్ద భద్ర పరిచే ఈ.వి.ఎం.ల స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత, కౌంటింగ్ రోజుల భద్రతలో భాగంగా నియోజక వర్గాల వారిగా బారికేడ్స్ ఏర్పాట్లు, సి.సి.కెమెరాలు ఏర్పాటు, అభ్యర్థులు, ఏజెంట్స్ ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు మరియు బందోబస్తు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని సిపి తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు కౌంటింగ్ రోజున ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరుగకుండా మూడు అంచెల భద్రత బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ హాల్లు, కౌంటర్లు,విద్యుత్, ఇంటర్నెట్, త్రాగునీరు,ఫైర్ సెక్యూరిటీ ఏర్పాటు, ఇతరత్రా పూర్తి సదుపాయాలు గురించి చర్చించడం జరిగిందని సిపి తెలిపారు.ఈ కార్యక్రమంలో జెఎన్టియు ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి, ఆర్డీవో హనుమాన్ నాయక్, రామగిరి ఎమ్మార్వో రామచంద్రరావు, డిప్యూటీ తాసిల్దార్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీని ఢీకొట్టేది రేవంత్ రెడ్డే

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఉంద న్నారు.రాజ్యాంగ విలువలు ఈ దేశంలో పరిక్షిం పబడాలంటే కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమి కి మద్దతు తెలపాలని ప్రజామిత్ర తరపున ప్రజలకు కొరివి వేణు గోపాల్ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ విజయానికి కృషి చేయండి

అన్నారు. కష్టపడ్డ వారిని గుండెల్లో పెట్టుకుంటానని అన్నారు.జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహన్రావు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండల అధ్యక్షుడు అల్లాడి యాదగిరి రావు, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యని శివకుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఏడవేన సంపత్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య, ఎంపిటిసి దొడ్డ గీత రాణి ,మాజీ సర్పంచులు వేల్పురి సంపత్ రావు, తాటిపాముల వకులారాణి శంకర్, పులిపాక నగేష్, తూటి రజిత రఫీ, మేడగొని సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులుదాసరి చంద్రమౌళి, బగ్గని మొగిలి, పెగూడ కుమార్, చెనవేన శ్రీనివాస్,తాళ్ళపెల్లి కుమార్, కుమారస్వామి, పిఏసిఎస్ డైరెక్టర్లు కొంకటి మల్లయ్య, నాయకులు తాళ్ళపెల్లి విష్ణు గౌడ్, అకోజు అశోక్ చారి, దుండే రాజేందర్, మండల రమేష్, బోడ బాపు, జంగా మోహన్ రెడ్డి, లక్కం ప్రభాకర్ తోపాటు కార్యకర్తలు మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### భారత్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుంది

అభ్యర్థి బిబి పాటిల్ అన్నారు.కామారెడ్డి లో లక్ష ఓట్లకు మించి బీజేపీ కి వస్తాయని,జహీరాబాద్ పార్లమెంట్ స్థానం గెలిచి మోదికి గిఫ్ట్ గా ఇస్తామన్నారు.గెలుపు ఖాయం అయ్యింది ఇక మెజారిటీ కోసమే కష్ట పడుతున్నామని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వేంకట రమణ రెడ్డి అన్నారు.కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి లో లక్ష ఓట్లకు మించి బీజేపీ కి వస్తాయనీ జోస్యం చెప్పారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం గెలిచి మోదికి గిఫ్ట్ గా ఇస్తామని , బిబి పాటిల్ గెలుపు ఖాయం అయ్యిందని, ఇక మెజారిటీ కోసమే కష్ట పడుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో ఎక్సైజ్ ఎస్ఐ మృతి



**ఎల్లారెడ్డిపేట, మే 03, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కాళి ప్రసాద్ (58) అనుమానాస్పదంగా శుక్రవారం మృతిచెందాడు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రసాద్ గత మూడు నెలల క్రితం ఎల్లారెడ్డిపేటకు బదిలీపై వచ్చారు. ఎలా రెడ్డిపేటలో తను కిరాయికి నివాసం ఉంటున్న ఇంట్లో అనుమానాస్పదంగా మృతిచెందాడు. ఎక్సైజ్ సిబ్బంది వివరాలమేరకు మృతునికి భార్య, పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతుడు శరీరంపై రాత్రి పూట ఎలాంటి లుంగీ లేక డ్రాయర్‌పై ఉండడం మృతదేహాంను చూస్తే అనేక అనుమానాలకు తావిస్తుంది. మృతికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న ఎస్ఐ రమాకాంత్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఫోటో వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ఎంపిక



**ఎల్లారెడ్డిపేట, మే 03, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్ష, నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి సుధగోని సురేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మహ్మద్ అజీముద్దీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మరోజు కుబేర స్వామి, శాద చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెంజర్ల తిరుపతి యాదవ్, కోశాధికారి నాగుల శ్రీధర్, సహాయ కార్యదర్శి ఎం హరిష్, గౌరవ సలహదారులుగా ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పాలాజీ శ్రీనివాస్ చారి, ఎండి ఫక్రుద్దీన్, ఎండి షాదుల్, కార్యవర్గ సభ్యులుగా ఏ రాజ్, మారోజు నరసింహచారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన అజీముద్దీన్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. భవిష్యత్ కార్యచరణ, ప్రణాళిక సూచలనలు, సలహాలు తీసుకొని ముందుకెళ్తానని అన్నారు. ఫోటోగ్రాఫీ, వీడియో గ్రాఫీకి సంబంధించినటువంటి ఫోటో ఫ్రేమ్స్, గిఫ్ట్ ఫోటో ఫ్రేమ్స్ స్టూడియో వాళ్లే తయారు చేయాలని అన్నారు. ఈ పనిని జనరల్ స్టోర్ వాళ్ళు, వేరే బిజినెస్ దారులు చేయడానికి వీలులేదని అందరం కలిసి వారిని వేడుకొని తమ వృత్తిని కాపాడుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు సబ్బాని ప్రకాష్, కోశాధికారి సాప సుధాకర్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారం



**ఎల్లారెడ్డిపేట, మే 03, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని అక్కపల్లి, దుమాల గ్రామాల్లో శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు బండి సంజయ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు దూరం పెట్టారని అన్నారు. గ్రామాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ నరేంద్రమోడి వైపు ఉన్నారని, ప్రజల నుండి అద్భుతంగా స్పందన వస్తుందన్నారు. మరోసారి నరేంద్రమోడిని ప్రధానమంత్రిగా చూడాలని గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్నారు. సంజయ్ కుమార్‌కు మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, బంధారపు లక్ష్మారెడ్డి, చందుపట్ల లక్ష్మారెడ్డి, మానుక కుమార్, అరవింద్, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నరేష్‌రెడ్డి, నంది నరేష్, అంజి, కృష్ణహరి, కిరణ్‌నాయక్, శ్రీశైలం, సంజీవరెడ్డి, ఆంజనేయులు, బాలగౌడ్, వేణులు పాల్గొన్నారు.ఖ

# ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావ వేడుకలు



**యైటింక్లయిన్ కాలని మే 03 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం డివిజన్‌లోని గనులు, ప్రాజెక్టు, విభాగాల్లో జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. యూని యన్ కార్యాలయంలో డివిజన్ ఉపాధ్యాక్షుడు కొత్త సత్యనారాయణ రెడ్డి జెండా ఆవిష్కరించారు, సివిల్ విభాగంలో జెండా ఆవిష్కరించి, కేక్‌కట్ చేశారు. ఆర్జీ-3 ఓసీపీ-1 ఆపరేషన్స్ , సైట్ ఆఫీస్ నందు 77వ ఐఎన్టీ యూసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఐఎన్టీయూసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం గని ఆవరణలో ఐఎన్టీయూసీ జెండా గడ్డం తిరుపతియాదవ్ ఎగురవేసి, కేక్ కటింగు చేసి, మిఠాయి తినిపించి ఘనంగా సంబరాలు చేశారు. కార్మికుల శ్రేయస్సుకై, అనుక్షణం పనిచేసి, ఎన్నోహక్కులను సాధించి, అండగా ఉండి సమస్యలపై పోరాడుతూ ఎన్నికల హామీలన్ని నెరవేర్చుటకు పై నాయకుల, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిరంతరం అందుబాటులో ఉండి పనిచేస్తామని, అలాగే మరొకసారి పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరి జి.వెంకటస్వామి, నాయకులు కొలిపాక సారయ్య, యం .ప్రభా కర్ రెడ్డి, చందులాల్ రాం చందర్ రావు, ప్రవీణ్ రెడ్డి, సంజీవయ్య, రాంచందర్, బుగ్గాజీ, సివిల్ డిపార్ట్మెంట్‌లో బరబత్తుల లక్ష్మణ్, వేముల కుమార్, ఓదేలు, శంకర్, చంద్రయ్య, నాగరాజు, సమ్మక్క యూనియన్ కార్యాలయంలో ఐరెడ్డి సంపత్ రెడ్డి, అక్రంఖాన్, నాచగోని దశరథమ్‌గౌడ్, ప్రభాకర్, అవినాష్, ఆకుల అబ్బిడి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బండిసంజయ్ గెలుపే కోసం పనిచేయాలి

**ముస్తాబాద్ మే 3 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల బదనకల్ గ్రామంలో ఐకేపీ సెంటర్, రైతులతోని.ఉపాధిహామీ కూలీలతో ప్రచారంలో భాగంగా.మండల అధ్యక్షులు మేరుగు అంజాగౌడ్, మాట్లాడుతూ . బిజెపి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పథకాలపై గ్రామాలలో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మీసా సంజీవ్, కరెడ్ల రమేష్ రెడ్డి శ్రీను, యాద గిరి,రవిందరుగౌడ్, ప్రశాంత్, మహిళా మోర్చాఅధ్యక్షురాలు.మహేశ్వరిపాల్గొన్నారు



## గడప గడపకు తిరుగుతు కాంగ్రెస్ నాయకులు విస్తృత ప్రచారం



**యైటింక్లయిన్ కాలని మే 03 (జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తిరుగుతూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ గెలిపించాలని 15,16,17,18,19, మజీద్‌లో ప్రచారం చేశారు. శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు...పార్లమెంట్ అభ్యర్థిని గెల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుండి ఆరు గ్యారంటీలను అమలు చేసిందన్నారు ఇంకా మిగిలిన గ్యారంటీలను ఎన్నికలు కాగానే అమలు చేయడం జరుగుతుందన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో నాయకలు కార్పొరేటర్, సాగంటి శంకర్, మారెల్లి రాజి రెడ్డి, నాచగోని దశరథమ్‌గౌడ్, జీ. రాజేష్, కిషన్ నాయక్, దేవనపల్లి చక్రపాణి, మాల్లారెడ్డి తిరుపతి రెడ్డి, మర్కా రాజు, ఆకుల రాజిరెడ్డి. అనుము రాములు, రమేష్ రెడ్డి, గౌస్‌పాషా, మారం కుమార్, అప్సర్, సంపత్, బండారి సునీత, అనిత, స్వర్ణలత, సల్లావుద్దీన్, వికాస్ రెడ్డి, జే. దామోదర్, శనిగరం తిరుపతి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల కో ఇంచా ర్జి కనిమేని చక్రధర్ రెడ్డి ప్రచారంలో





**ముస్తాబాద్ మే3(జనం సాక్షి)** పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను సాధించి, అధికారంలోకి రాబోతుందని కరీంనగర్ ఉమ్మడి ఎన్నికల కో ఇంచార్జి కనమేని చక్ర ధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం ను ప్రారంభించారు .. గ్రామంలో ని ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు.హస్తము గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ, హామీలను నెరవేరు స్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల ఆరోగ్య బీమాను అమలుచేసిందన్నారు.ఎన్నికల అనంతరం అర్హులం దరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయను న్నట్లు తెలిపారు. ఆగస్టు 15న రెండు లక్షల రూపా యల రుణమాఫీని అమలు చేస్తుంది అని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది అని చెప్పారు. ఎన్నికల ఇంచార్జి గా నియామకం కావడంతో గూడూరు గ్రామంలో ని నాయకు లు,కార్యకర్తలు చక్ర ధర్ రెడ్డి ని శాలువా తో సత్కరించి అభిన ందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాత్రి వేళల్లో కూడా ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

## మల్లికార్జున్ బాబు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనం సాక్షి)రాబోయే మూడు రోజులల్లో జిల్లాలో ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో ధాన్యాన్ని రాత్రి సమయంలో కూడా లిఫ్ట్ చేయవల సినదిగా జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కామారెడ్డి, రామారెడ్డి మండలాలలోని వివిధ కొనుగోలు కేంద్రాలను, బాయిల్డ్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు చేశారు. ముందుగా కామారెడ్డి మండలంలోని గర్గుల్ లో కేంద్రాన్ని, రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట్, ఉప్పల్ వాయి, రామారెడ్డి లలో కొనుగోలు కేంద్రాలను,రెడ్డిపేట లోని భాగ్యలక్ష్మి బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖీ అయి కేంద్రంలో వసతుల ఏర్పాట్లు, పేమెంట్ విషయమై ఆరా తీయగా ధాన్యం తూకం వేసిన మూడు రోజులల్లోగా ఖాతాలో డబ్బులు జమ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఈ సందర్భంగా డీఎస్ ఓ మాట్లాడుతూ ఈ నెల 5 నుండి 7 వరకు వర్షాలు పడే సూచనలున్నందున ధాన్యం తడవకుండా రైతులు అప్రమత్తంగా ఉండి ఎత్తు పల్లాలపై ధాన్యం ఉంచి టార్పాలిన్లు కప్పాలని, అధైర్య పడవద్దని సూచించారు.తూకం వేసిన ధాన్యాన్ని రాత్రి పొద్దుపోయాక కూడా ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని నిర్వహకులకు, అదనంగా హమాలీలలను ఏర్పాటు చేసుకొని లారీలు వచ్చిన వెంటనే ధాన్యం ఆన్ లోడ్ చేసుకోవాలని మిల్లర్ల కు సూచించారు. రైతులకు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లు కేంద్రాలలో అందుబాటులో ఉంచుకోవాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు.ట్యాబ్ ఎంట్రీ 80 నుండి 85 శాతం అవుతుండడం మిల్లులకు తరలించిన రెండు రోజులల్లోగా రైతుల ఖాతాలో డబ్బులు పడేలా చూడాలన్నారు.

# మహిళల పిల్లల రక్షణే ప్రభుత్వాల లక్ష్యం

## బిఅంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం

## బిసూపర్వైజర్ స్రవంతి



శంకరపట్నం,మే03(జనం సాక్షి):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని అంగన్వాడీ సూపర్వైజర్ స్రవంతి అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియో జకవర్గం శంకరపట్నం మండలం ముత్తారం అంగన్వాడి కేంద్రంలో స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించి ఆరోగ్య రక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ స్రవంతి మాట్లాడుతూ మహిళల గర్భిణీ స్త్రీల చిన్నపిల్లల రక్షణ ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల ద్వారా అనేక సేవలందిస్తుందని అంగన్వాడి సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. పాఠశాలలకు సెలవులు ప్రారంభమైన జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఉత్తర్వుల మేరకు ముత్తారం గ్రామంలో స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహి ళలకు గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పై అవగాహన కల్పించి, పౌష్టిక ఆహారం వినియో గంపై, క్షేత్రస్థాయి అవగాహన కల్పించినట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వము అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదల క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నమోదు చేసి నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు చిన్నారుల ఎదుగుదల మహిళల, బాలికల ఆరోగ్యం పూర్తి సమాచారాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవిక, అంగన్వాడీ టీచర్ భాగ్య, కవిత, ఆశ వర్కర్ మల్లీశ్వరి, పద్మ ,గర్భిణీ స్త్రీలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ సర్పంచులు



జమ్మికుంట, మే 3 ( జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న వారు మాజీ సర్పంచులు జమ్మికుంట బి.ఆర్.ఎస్. మాజీ సర్పంచల ఫోరం అధ్యక్షుడు శంభునిపల్లి మాజీ సర్పంచ్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ,పాపక్కపల్లి మాజీ సర్పంచ్ కాట్మండి మహేందర్, తనుగుల మాజీ సర్పంచ్ చిలుముల వసంత రామస్వామి, శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య, శంభుంపల్లి బి.ఆర్.ఎస్ గ్రామ అధ్యక్షులు సదానందం, బి.ఆర్.ఎస్. యూత్ అధ్యక్షులు మదిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిలు ఉన్నారు .వీరందరూ నిన్నటి వరకు హుజురాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచరులుగా కొనసాగినవారే కావడం విశేషం.ఈ కార్యక్రమంలో వీరితోపాటు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదారపు లింగారావు, మాధవరావు తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఎంపీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



**ముస్తాబాద్ మే 3 (జనం సాక్షి**ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో, మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేపట్టి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎద్దండి నర్సింహారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల హామీలు చెప్పి ప్రభుత్వంలోకి వచ్చిందని ఇప్పుడు వాటి గురించి మర్చిపోయారని అన్నారు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అంటే నమ్మి ఓటేస్తే కనీసం రైతు బంధు నగదు కూడా ఇవ్వలేదని, ఎకరాకు రూ.15వేలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్, మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం, నిరుద్యోగులకు రూ.4వేల భృతి ఇస్తామని చెప్పి ఇప్పటికీ నెరవేర్చలేదని విమర్శించారు.కరీంనగర్ ఉమ్మడి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు ఈ ప్రచారంలో బీ ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాశీకి వెళ్లిన వచ్చిన వ్యాపారస్తులు 200మందికి అన్నదానం




**యైటింక్లయిన్ కాలని మే 03 (జనం సాక్షి) :** పట్టణములోని స్థానిక మేయిన్ షాపింగ్ కాం ప్లెక్స్‌లోని 21మంది వ్యాపారస్తులు గత పది రోజులుగా కాశీ, గయ, అయోధ్య, నయినీ శరణం వంటి తీర్థయాత్రలు చేశారు. ఇట్టి తీర్థయాత్రలో భాగంగా కాశీ, గయలో పితృదే వతలకు పిండ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ముందుగా శ్రీబాలరాముడి చిత్రపటానికి ఆలయ అర్చకులు గోవర్ధనగిరి జగన్నాథాచార్యులు పలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశ్వీరాదం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆనంతరం 200మందికి వ్యాపారుస్తులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి, ఎరబెల్లి సంపత్‌రావు, తమ్మిశెట్టి చంద్రప్రకాష్, బల్లికొండ రవీందర్, మంద మహేందర్ రెడ్డి, పొన్నమనేని మధుసూధన్‌రావు, కరుణాకర్ రెడ్డి, జబ్బర్‌సింగ్,మహిళలు ఎరబెల్లి లక్ష్మి, సుభద్ర, గంగుల విజయ, మంద మంజుల, బెల్లంకొండ రమాదేవీ, బల్లికొండ మంజుల, పొన్నమనేని అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాది హామీ కూలీలకు 300 రూపాయలు చెల్లించాలి జాన్ వెస్లీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనం సాక్షి)**మండలాలలో ఉపాధి హామీ పథకం క్రింద ప్రజలకు అవసరమైన వివిధ పనులను గుర్తించి కూలీలకు ఉపాధి కల్పిస్తూ, కనీస వేతనం 300 చెల్లించేలా చూడాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ డిప్యూటీ కమీషనర్ జాన్ వెస్లీ అధికారులకు సూచిం చారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో డిఆర్ డిఓ చందర్ నాయక్ తో కలిసి కూలీల హాజరు శాతం, కనీస వేతనం, పని ప్రాంతాలలో సౌకర్యాలపై ఎంపిడిఓలు, ఎపిఓలు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లతో సమీక్ష సమావేశం నిర్వాహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని మండలాలలో కూలీల హాజరు, కనీస వేతనం చాలా తక్కువగా ఉందని, రాబోయే వారం రోజులల్లోగా సమీక్షించి హాజరు శాతం, కనీస వేతనం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు వడదెబ్బ తగలకుండా పనిచేసే చోట టెంట్లు, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో కామారెడ్డి, మాచారెడ్డి, తాడ్వాయి, రాజంపేట, రామారెడ్డి మండలాల ఎంపిడిఓలు, ఎపిఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



**సుల్తానాబాద్,మే 03(జనంసాక్షి) :** మండలం లోని కను కుల ,రామునిపల్లి, గ్రామాలలో బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం ఐకేపీ కేంద్రాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న రైతు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రైతులకు హమాలి కార్మికులకు వివరిం చారు.మరోసారి నరేంద్ర మోడీని ప్రధానిగా చేయడానికి ప్రతిఒక్కరు తమ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేసి గోమాస శ్రీనివాస్ ను అత్యదిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజన్న పటేల్, నాయకులు ఇగరం రామస్వామి, నర్సింగోజు రమేష్, కొమ్మిడీ కుమార్ రెడ్డి,ఆకుల లక్ష్మణ్,మెంగాని కుమార్, కొమ్మిడి రాంరెడ్డి, శేఖర్ మాస్టర్,అప్పని సురేష్,సుబ్బాని సురేష్, వడ్లకొండ శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భాను ప్రసాదరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు



**సుల్తానాబాద్,మే 03(జనం సాక్షి):** ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు మండల నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎర్రవెల్లి రామారావు, ఎర్రవెల్లి వేణుగోపాలరావు, .కొదురుపాక మాజీ సర్పంచ్ దేవరనేని సాగర్ రావు, మూల హరీష్ గౌడ్ తదితరులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నేతలు



**సుల్తానాబాద్,మే 03(జనం సాక్షి) :** పెద్దపల్లి ఎమ్మెల్యే విజ య రమ ణా రావు ఆదేశాల మే ర కు శుక్రవారం 9వ వార్డులో వా ర్డు ఇన్చార్జి బిరుదు కృష్ణ ఆధ్వ ర్యంలో సింగిల్ విండో చైర్మన్ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ శ్రీగిరి శ్రీని వాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తొర్రి కొండ ప్రభాకర్ తది తరులు ఇంటింటా తిరిగి కాం గ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గతంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను విడతలవారీగా అమలు చేస్తున్నామని, అమలు కానీ పథకాలను అతి తొందరలో అమలు చేసి తీరుతామన్నారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన దివంగత కాక వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు యువ నేత గడ్డం వంశీకృష్ణ మరింత ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్నారని గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణంతో పాటు గ్యాస్, 200 యూనిట్ల కరెంటు మాఫీ, ఆరోగ్యశ్రీ పథకం అమలు, రైతుబంధు వంటి పథకాలు అమలు చేసి సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం మరిన్ని పథకాలకు అంకురార్పణ చేయనున్నారని , నిరుపేద అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వారు పేర్కొన్నారు. గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సభ్యులుగా గెలుపొందిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి రి మహేందర్, బిరుదు కృష్ణ, నన్ను, అమిరి శెట్టి రాజలింగం, తొర్రి కొండ ప్రభాకర్, మెంగని శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోవద్దు

### కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రచారం

### ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,మే 03(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ మాత్రం అమలు చేయక ప్రజలను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి మోసం చేయడానికి చూస్తుందని, కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సూచించారు. శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని చిన్న కల్వల, నారాయణపూర్, కొదురుపాక, దేవునిపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి, బి ఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సమావేశాలలో దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కి ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయలేదని, విమర్శించారు. 6 గ్యారంటీ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసి మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నారని మోసపోవద్దని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని, ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ ఎంపీపీ పాల రామారావు , మండల పార్టీ కన్వీనర్ బోయిని రాజ మల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ఎస్ యువనేత పురం రమణ, ఎంపీటీసీ సభ్యులు గుర్రం సంపత్ గౌడ్, రాజయ్య పటేల్, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, జిల్లా నాయకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, బి ఆర్ఎస్ యూత్ శాఖ అధ్యక్షులు సురేష్, తోడేటి బాలాజీ గౌడ్ తో పాటు బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### భద్రత సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

### విద్యుత్ శాఖ పెద్దపెల్లి ఎస్ ఈ బొంకూరు సుదర్శన్



**మంథని, (జనంసాక్షి) :** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ పెద్ద పెల్లి ఎస్ ఈ బొంకూరు సుదర్శన్ సూచించారు. శుక్రవారం మంథనిలో విద్యుత్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సుదర్శన్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ వారు సూచించిన భద్రత సూచనలను ప్రతి ఒక్క వినియోగదారుడు పాటించాలని ఆయన కోరారు. ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ ప్రమాదాలు మాకు ఎంతో ఆందోళన కలిగిస్తున్నాయని, భద్రతా సూచనలను పాటిస్తే ఇలాంటి ప్రమాదాలు అరికట్టబడతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈదురు గాలుల వల్ల, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తుం టాయన్నారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులకు ఇలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం బి ఈశ్వర ప్రసాద్ డి ఈ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పంపు సెట్లు వినియోగించినప్పుడు కరెంటు మోటార్లను ఉపయోగించినప్పుడు, ఫుట్ వాల్స్, సర్వీస్ వైర్లు ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం మూలంగా విద్యుత్ ప్రమాదాలు జరిగే సూచనలు ఉన్నాయన్నారు. ఏ ఈ సిహెచ్ మల్లయ్య మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాల్లో జంతువుల బారిన పడకుండా అరికట్టడానికి కరెంట్ వైర్లు ఏర్పాటు చేస్తున్నారని ఇది ఎంతో ప్రమాదకరమన్నారు. కరెంటు తీగలు లూజుగ ఉన్న విద్యుత్ స్తంభాలు ఒరిగి ఉన్న విద్యుత్ శాఖ వారికి తెలిపితే వెంటనే వాటిని సరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి.రవి, డి ఈ టెక్నికల్ ,పెద్దపల్లి, బి.ఈశ్వర్ ప్రసాద్, డి ఈ మంథని,ఏ డి ఈ ఠాకూర్ విజయ గోపాల్ సింగ్, కమాన్పూర్,ముత్తారం , బేగంపేట ,మంథని ,ఎక్లాస్పూర్ ఏఈ లు ఆర్ రాజేంద్ర కుమార్, అజ్మీరా హనుమాన్ దాస్ , కె మహేందర్ రెడ్డి, సి హెచ్ మల్లయ్య, బి శ్రీధర్ తో పాటు మంథని సబ్ డివిజన్ లోని నాలుగు మండలాల కి సంబంధించిన విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరెకటికలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### షబ్బీర్ అలీ కి వినతి పత్రం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 (జనం సాక్షి)**ఆరెకటికలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్టు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ఆరె కటికల ఓట్లను వాడుకొని మోసం చేసిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి మీరు చేస్తున్న వృత్తి అభివృద్ధికి కృషిచేసి మాంసాన్ని వేరే దేశాలకు ఎగుమతి చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చి మరిచిపోయిన కేసీఆర్ మోసం చేశాం న్నారు. తెలంగాణ రాష్ట్రంలో అరెకటికలు 20 లక్షల మంది ఉంటారని అంచనా బిఆర్ఎస్ వారిని ఓటు బ్యాంకుగా వాడుకొని పార్టీ కార్యకర్త లుగానే చూస్తూ, అవసరానికి వాడుకునే బానిసలుగా చూసాం న్నారు. ఆరెకటిక వర్గాలు రాజ్యాధికారంలో వాటా, వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకై ఎప్పటి నుంచో కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తుందని, ఎన్నికలవగానే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకై కృషిచేసి సమస్యలను తీరుస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరెకటిక ప్రజలకు రాజ్యాంగ ఫలాలు దక్కేలా వారికి విద్యా, వైద్యం ఆర్థికంగా ఉండేటట్లు కృషి చేస్తామన్నారు. స్థానిక ఎన్నికల్లో రాజ్యాధి కారంలో వాటా కోసం ఆరెకటిక వర్గానికి వారు గెలిచే అవకాశ మున్న స్థానంలో కౌన్సిలర్, ఎంపీటీసీ, సర్పంచ్, గా అవకాశం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఆరకటిక జనాభా లెక్కలు కూడా లేవని. రావాల్సిన వాటను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య ఆధ్వర్యంలో వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయం దగ్గర మున్సిపల్ కార్మికులను కలిసి

## సమస్యలు అడిగి తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, మే 3, (జనంసాక్షి)** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా చేతి గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కోరారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శాసనసభ్యులు రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో రామగుండానికి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయిస్తామని శాసనసభ్యులు సభ్యులు రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. రూ. 7లక్షల 50 కోట్ల అప్పు చేసి 2 లక్షల కోట్ల రూపాయల సంపాదించుకున్నారన్నారు. ఫోన్ల ట్యాపింగ్ చేసిన కేసీఆర్, కేటీఆర్‌తో పాటు మిగితా నాయకులకు కవితకు పట్టిన గదే పడుతుందని రాజ్‌ఠాకూర్ తెలిపారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, గోదావరిఖని కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్, కార్పొరేటర్ ముస్తఫా, కార్పొరేటర్ పాతిపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్ రాజ్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమరయ్యగౌడ్

### పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను మెజారిటీతో గెలిపించండి



**రామగిరి, మే 3, (జనంసాక్షి)** రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి ఎంపీపీ ఆరేళ్ళి దేవక్క - కొమరయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే పెద్దపెల్లి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేయడం జరిగిందని అన్నారు, ఎంపీ ఎన్నికల తర్వాత మిగతా గ్యారంటీలు కూడా అమలు కాబోతున్నాయని తెలియజేయడం జరిగింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తే ఉపాధి హామీ కూలీలకు 400 వేతనం ఇవ్వబడును. ఎన్నికల కోడ్ ముగియగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, ముత్యాల శ్రీనివాస్, ఉడుత శంకర్, కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, పుల్లెల కొమరయ్య, పుల్లెల సతీష్, పాశం కొమరయ్య, కాసేటి తిరుపతి, ఎండీ చోటమియ, మాటేటి రవి, కన్నూరి పర్వతాలు, ఉగ్గే నవీన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి పై మాట్లాడే అర్హత బిజెపి ఎంపీ అరవింద్ కు లేదు

## కాంగ్రెస్ నాయకులు



**మల్లాపూర్ మే03 (జనంసాక్షి )** జీవన్ రెడ్డి పై మీద మాట్లాడే అర్హత బిజెపి ఎంపీ అరవింద్ కు లేదు అని శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటిసి జలపతి రెడ్డి అన్నారు. అలాగే ఐదు సంవత్సరాలు ఎంపీగా పనిచేసి కనీసం 50 లక్షల పని పని చేసింది లేదు. జీవన్ రెడ్డి గారు ఏం చేశాడని ప్రశ్నించే ముందు ఆయన చేసిన అభివృద్ధి తెలుసుకోవాల్సింది. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడడం సిగ్గుచేటు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రోడ్లు భవనాల మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసినటువంటి బాధనకుర్తి వంతెన అరవిందుకు కనబడటం లేదా, జగిత్యాలలో వ్యవసాయ కళాశాల కనబడటం లేదా, మల్లాపూర్ మండలంలో వేంపల్లి, కొత్తపేట్ బ్రిడ్జి అరవింద్ కు కనబడటం లేదా, రేగుంట ఇటిక్యాల వంతెన కనబడటం లేదా, ఉత్తర తెలంగాణలోనే ఏకైక మామిడి మార్కెట్ కనబడటం లేదా, మారుమూల గ్రామమైనటువంటి జగన్నాథ్ పూర్ వంటి గ్రామానికి సైతం రహదారి నిర్మించినటువంటి ఘనత జీవన్ రెడ్డికి చెందుతుంది. నిన్న గాక మొన్న రేవంత్ రెడ్డి తో మాట్లాడి 43 కోట్లు రైతుల పాత బకాయిలు విడుదల చేయించిన ఘనత జీవన్ రెడ్డికి చెందుతుంది. నీవు ఐదు రోజులలో పసుపు బోర్డు ఇస్తానని రైతులకు బాండ్ పేపర్ రాసి ఇచ్చి ఏం చేశావు, సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభం చేస్తా అన్నావు ఏం చేశావు. జీవన్ రెడ్డిని విమర్శించే కనీస అర్హత లేని వాడివి, ఆయన గురించి మరొక్కసారి ఏం చేశాడని ప్రశ్నిస్తే నీ గుండు పై గాడిద గుడ్డుతో సన్మానం చేయాల్సి ఉంటది జాగ్రత్త, నిజామాబాదుకు గుండు అరవిందు తెచ్చింది గాడిద గుడ్డే, ఖబర్దార్ అరవింద్ జీవన్ రెడ్డి ని విమర్శించే ముందు ఆయన గూర్చి పూర్తిగా తెలుసుకొని మాట్లాడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి మరియు మండల అధ్యక్షులు పుంద్రా శ్రీనివాసరెడ్డి లక్ష్మ రెడ్డి కోటగిరి ఆనంద్ గౌడ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ కొంపెల్లి రాజేష్ రామ లక్ష్మణ్ గడ్డం అశోక్ రెడ్డి తిప్పిరేని రాజేశం నామనంది నర్సయ్య రాగావులు కిషన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి కొంపల్లి రాకేష్ బండారి రమేష్ బొల్లం రఘు నూతిపెల్లి రాజం గడ్డం శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు...

# ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తికి పరామర్శ

## పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



**జూలపల్లి, మే 3. (జనంసాక్షి) :** మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన దాడి రాజయ్య కుమారుడు దాడి విజయ్ యాక్సిడెంట్లో గాయపడి చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ శుక్రవారం హాస్పిటల్ కి వెళ్లి అతని యోగక్షేమాలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## గెలుపు దిశగా వెళ్తున్న బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



**జూలపల్లి, మే 3(జనం సాక్షి) :** మండలంలోని తెలుకుంట గ్రామ శివారులో జరిగే ఉపాధి హామీ పనుల కూలీలను మరియు గ్రామంలోని రైతులు, హమాలి సోదరుల వద్దకు గ్రామస్థాయి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో కలిసి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ఓటును అభ్యర్థించడం జరిగింది అనంతరం రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కుబేరునికి కుచేలునికి జరుగుతున్న ఈ పోరులో కుబేరుని వద్ద ధనం ఉంటే కుచేలుని దగ్గర ప్రేమ మాత్రమే ఉందని ఆ ప్రేమతోనే పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది చొక్కా రెడ్డి, తెలుకుంట గ్రామ ఎంపీటీసీ సభ్యుడు కత్తెర్ల శ్రీనివాస్, కుమ్మరికుంట ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షుడు చొప్పరి శేఖర్, మాజీ ఉపసర్పంచ్ చొప్పరి నర్సింగం నాయకులు నల్లాల స్వామి, తీగల వీరేశం, మల్లారపు శ్రీకాంత్, శ్రీరాముల అంజయ్య, నేవూరి మల్లేశం, జూపాక సతీష్, శ్రీరాముల కనకాచారి, తడకపల్లి వెంకటేశం, పిట్టల రాజకుమార్, తీగల స్వామి, ఉపాధి హామీ కూలీలు, నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీడీకే.ఓసీపీ-5ను సందర్శించిన జీఎం (సర్వే)



**గోదావరిఖని, మే 3, (జనంసాక్షి)** సింగరేణి రామగుండం ఏరియా -1ను కార్పోరేట్ జీఎం (సర్వే) ఎండి. జయినుల్లాబుద్దీన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిడికే -ఓసి-5 ఓవర్‌బర్డెన్ తరలింపు కాంట్రాక్ట్ ముగుస్తున్న నేపథ్యంలో రాబోవు ఓవర్ బర్డెన్ నూతన కాంట్రాక్ట్‌కు సంబంధించి ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్‌తో చర్చించారు. తర్వాత జిడికే -ఓసి-5 నూతన ఓవర్ బర్డెన్ కాంట్రాక్ట్ ఇవ్వవలసిన ఫిక్స్‌డ్ లిడ్ పాయింట్స్‌ను మ్యాపుల ద్వారా పరిశీలించారు. ప్రస్తుతం తీసిన ఓవర్ బర్డెన్, రాబోవు నూతన కాంట్రాక్ట్ ద్వారా తీయాల్సిన ఓవర్ బర్డెన్ తరలింపు గురించి అధికారులతో చర్చించారు. ఇందుకు సంబంధించిన మ్యాపులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి ప్రభాకర్, జిడికే ఓసి-5 పిఒ చంద్రశేఖర్, మేనేజర్ రామస్వామి, సర్వే ఆఫీసర్స్ సురేష్, అశోక్ పాల్గొన్నారు.

# ఘనంగా పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు




**రామగిరి, మే3, (జనంసాక్షి)** రామగిరి మండలం సెంటినరీకాలనీలో ఘనంగా పత్రిక స్వేచ్ఛ దినోత్సవ వేడుకలు శుక్రవారం రామగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచంలో పత్రికలకు ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు పీవీరావు, బుర్ర తిరుపతి, పొన్నం శ్రీనివాస్, చిందం రమేష్, నల్లూరి లింగయ్య, కాపర్తి వెంకటేష్, పోలు మధుకర్, చిలుక సురేష్, చింతం కిరణ్, సూత్రం శ్రీధర్, ఊట్ల. తిరుపతి రెడ్డి, జికె రాజు, జ్యోతుల ప్రవీణ్, దొంతుల మణికంఠ, ఏకు రవీందర్, కాపర్తి అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో

## బిజెపిలో చేరిన అమ్దాపూర్, మందర్న మాజీ సర్పంచులు



**బోధన్, మే 3 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంలోని ఆమ్దాపూర్, మందర్న గ్రామాల మాజీ సర్పంచులు శుక్రవారం ఎంపీ అరవింద్ ధర్మపురి సమక్షంలో గులాబీ గూటి నుండి భారతీయ జనతా పార్టీలో చేరారు. బోధన్ నియోజకవర్గ నాయకులు బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సమక్షంలో బోధన్ నియోజకవర్గంలోని మందర్న గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్, అమ్దాపూర్ మాజీ సర్పంచ్ సిర్ప సుదర్శన్, అమ్దాపూర్ ఉప సర్పంచ్ సంగోజి రాధాకృష్ణ, అమ్దాపూర్ గ్రామస్తులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాకార్యదర్శి కుర్మే సురేంధర్, వార్డ్ మెంబర్ లక్ష్మణ్ గౌడ్, బాబు రావు, శ్రీనివాస్ గౌడ్, గోపీ, కుర్మే హన్మండ్లు, నవత్ సత్యనారాయణ, చింతకుంట సాయిలు, కృష్ణా, సుధాకర్, సురేంధర్ , కృష్ణా, సాయిలు, శేఖర్, సుభాష్ రెడ్డి, ప్రశాంత్, స్వామి, నరేష్, సుధాకర్, సాంబయ్య, రాజేంద్రర్ , శ్రీను, గంగాధర్, రాజు, సురేష్, మహేష్ అధిక సంఖ్యలో బీ, కాంగ్రెస్ పార్టీ నుండి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, వివిధ మండలాల అధ్యక్షులు ప్రవీణ్, కోల ఇంద్రకరణ్, మనోహర్ పటేల్, ప్రధాన కార్యదర్శులు జిలకర్ర ప్రవీణ్, సాయినాథ్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఎడపల్లిలో రూ. లక్ష ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



**ఎడపల్లి, మే 3 ( జనంసాక్షి ) :** ఎడపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బండి శ్రీనివాస్ ప్రమాదంలో చనిపోగా ఆయన భార్య బండి ఉమకు లక్ష రూపాయల చెక్కును అందించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో బండి శ్రీనివాస్ జనరల్ ఇన్సూరెన్స్ కట్టడం జరిగింది. కఠిన రెండు రోజులకే మృతుడు మరణించడంతో ఇన్సూరెన్స్ అధికారులు ఈ మేరకు నేడు బండి ఉమకు లక్ష రూపాయలు ఇచ్చిన చెక్కును అందించారు. ఎడపల్లి గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు కేసరి రవీందర్ గౌడ్, అధ్యక్షులు పుట్ట అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బీమా సలహాదారులు ఎం సుభాష్ గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పుట్ట నర్సాగౌడ్, కె మల్లాగౌడ్, కె నాగ గౌడ్, కే ప్రభాకర్ గౌడ్, దాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, నర్స గౌడ్, కె బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి ఎంపీడీవోగా ఎన్ శంకర్

**ఎడపల్లి, మే 3 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎన్ శంకర్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కామరెడ్డి ఎంపీడీవోగా విధులు నిర్వహించి ఎడపల్లి ఎంపీడీవోగా బదిలీ అయినప్పటికీ ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో గోపాలకృష్ణ పదవీ విరమణ సందర్భంగా ఎంపీడీవో శంకర్ ను రెంజల్ ఎంపిడిఓగా ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు కాగా ఎడపల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన గోపాలకృష్ణ పదవీ విరమణ చెందడం



తిరిగి తన స్థానమైన ఎడపల్లి ఎంపీడీవోగా శంకర్ నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఇందుకు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఎంపీడీవో ఎన్.శంకర్ కోరారు.

# ఎడపల్లిలో జీవన్ రెడ్డి గెలుపు కోసం

## జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రచారం

**ఎడపల్లి, మే 3 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ రజిత యాదవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ సర్కార్ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఇప్పటివరకు ఐదు వాగ్దానాలను అమలు చేయడం జరిగిందని రుణమాఫీ, పెన్షన్ లను సైతం త్వరలో ఇవ్వడం జరుగుతుందన్నారు. బోధన్ చక్కెర ఫ్యాక్టరీ సైతం కాంగ్రెస్ సర్కారం చిత్తశుద్ధితో ఉందని అందులో భాగంగా ఫ్యాక్టరీని తెరిపించేందుకు నేడు నిధులను సైతం విడుదల చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్రంలో సైతం కాంగ్రెస్ సర్కారం వచ్చే విధంగా ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాణిక్ రజిత యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అంగపట్నం ప్రమీల, యూత్ కాంగ్రెస్ ఎడపల్లి మండల అధ్యక్షులు ఐరేండ్ల నవీన్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు రత్నాకర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్, చైర్మన్ వాగ్మారే అర్చన, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకం కూలీల వద్ద మెగావత్ సరిదాస్ ప్రచారం



**ఎడపల్లి, మే 3 ( జనంసాక్షి ) :** మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నవీపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉపాధి హామీ పథకం కూలీల వద్ద ఉపాధి హామీ బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మేఘవత్ సరిదాస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దశలవారీగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్దలు జీవన్ రెడ్డి గెలుపు కోసం నవీపేట్ మండలంలోని దర్యాపూర్, నవీపేట్, అభంగపట్నం గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో నియోజకవర్గ ఉపాధి హామీ కోఆర్డినేటర్ మేఘవత్ సరిదాస్ ప్రచారం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జీవనోపాధి కల్పించడానికి మాహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఈ పథకం గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి దొరుకుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసివేయాలని ఆలోచిస్తుందని, పేద ప్రజలకు తీరని అన్యాయం చేస్తుందని తెలిపినారు. 60 సంవత్సరాలలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎన్నో పబ్లిక్ సెక్టార్ యూనిట్స్ ని భారతదేశ శ్రేయస్సు కోసం ఏర్పాటు చేస్తే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కొంతమంది పెట్టుబడిదారులకు అప్పచెప్పుతుందని, ప్రజా సొమ్మును దుర్వినియోగం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మాహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిదినాలను పెంచుతుందని, ఉపాధి హామీ కూలీల వేతనాన్ని రోజుకి 400 రూపాయలు చెల్లిస్తుందని, ఉపాధి హామీ లేని ఊరు ఉండదని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామంలో పేద ప్రజలు ఉపాధి హామీపై ఆధారపడుతున్నారన్నారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేయకుండా ప్రోత్సహిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు ఏర్పాటు చేసే విధంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పొందుపరిచిందన్నారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రజలందరూ కూడా కులమత రాజకీయాలకు అతీతంగా ధర్మ మార్గంలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని తెలిపినారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టతో గెలిపించాలని బోధన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధి హామీ కో ఆర్డినేటర్ మెగావత్ సరిదాస్ పిలుపునిచ్చారు.

# పట్టణ పద్మశాలీల ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఆర్మూర్, మే 3 ( జనం సాక్షి):** ఆర్మూర్ పట్టణ పద్మశాలీల ముఖ్య నాయకులు అయినటువంటి మాజీ కౌన్సిలర్ గుద్దేటి రమేష్, ఆర్మూర్ పట్టణ పద్మశాలీల సంఘం(8 తర్పల) అధ్యక్షులు అంబల్ల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు (8 తర్పల) అద్యక్షులు గుద్దేటి డిష్ రాము,ఆర్మూర్ నియోజకవర్గ పద్మశాలీల సంఘం అధ్యక్షులు దాసరి అనిల్ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ విప్ అనిల్ ఈరవత్రి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి ,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్,కౌన్సిలర్లు శాల ప్రసాద్,కొంత మురళి, ఆర్మూర్ మాజీ సర్పంచ్ సదాశివ్,మాజి కౌన్సిలర్ మహమూద్ అలీ,ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు జిమ్మి రవి,అజ్జు బాయ్,రాజు భాయ్,చిట్టి రెడ్డి పాల్గొన్నారు.

